విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

అటకెక్కిన..అల్లం ధర రూ.280!

-రూ.100గా కొనసాగుతున్న టమేటా

-సామాన్యుల జీవనం కష్టతరంగా మారిన వైనం

విశాలాంధ్ర-నెల్లూరు: గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర సరుకులలో ఒకటైన అల్లం అందని రీతిలో మంగళవారం ఒక కిలో రూ.280 ధరతో అటకెక్కిందనే చెప్పాలి. అల్లం మొదటి రకం రూ. 280, రెండవ రకం రూ.240, మూడవ రకం రూ. 200 ధర పెరిగింది. టమోట ఒక కిలో రూ.100లుగా, గడిచిన నాలుగు రోజుల నుంచి కొనసాగుతుంది. దాంతో సామాన్యుల జీవనం మారింది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర సరుకులు కందిపప్పు, పచ్చనగపప్పు, చింతపండు, పచ్చనగపప్పు, తెల్ల గడ్డలు, ఎర్రగడ్డ, మినప్పప్పు, చిక్కుడుకాయలు, దోసకాయలు, క్యారెట్ తదితర కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. ధరలు పెరగడంతో అసంఘటిత రంగ కార్మికుల కుటుంబ పోషణ కష్టంగా మారింది. ముఖ్యంగా భూమిలో నీటి శాతం తక్కువగా ఉండే రాష్ట్రాల జిల్లాలలో అల్లం, టమేటా, చిక్కుళ్ళు తదితర పంటలు పండుతాయని సమాచారం. ఎప్పటినుంచో కర్ణాటకలోని కోలార్, రాయదుర్గం, ఆంధ్రప్రదేశ్లోని మదన పల్లి, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతులు అవు తాయని సమాచారం. దేశ వ్యా ప్తంగా గుజరాత్ లో తుఫాన్ కుర వడం, పలు రాష్ట్రాలలో వర్షాలు అధి కం గా పడ్డాయి. దాంతో కూరగాయలు పండిస్తున్న జిల్లాల నుంచి ఎగువ రాష్ట్రాలకు ఎగుమతులు అవుతున్నాయని సమాచారం. మన రాష్ట్రంలో కూరగాయల ధరలు అత్యధికంగా పెరగడం కారణం, ఆ జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాలకు కూరగాయలు ఎగుమతులు పోవడం కారణంగా, మనకు కూరగాయల ధరలు అందని రీతిలో ఆకాశాన్నంటాయి. టమాటా ధరలు అధికంగా పెరగడంతో, నేరుగా ప్రభుత్వమే రైతుల వద్ద కొనుగోలు చేసి, రైతు బజార్లో సుమారుగా రూ.50 లకు ప్రజలకు విక్రయాలు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో అల్లం అత్యధికంగా రూ.280ల ధర పలకడంతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన నిత్యవసర సరుకులు, కూరగాయలు ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు హడలిపోతున్నారు. కూరగాయ లుతో పాటు, ప్రతి కూరలో వినియోగించే ఆకుకూరలైన కరివేపాకు, కొత్తిమీర ఒక్కొక్క కట్ట (మీడియం) సుమారు రూ.30, రూ.30 లెక్కన ధర పెరిగింది. పెరిగిన ధరలు తగ్గించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధిక ధరతో వ్యాపారం తగ్గుముఖం పట్టింది

అత్యధికంగా అల్లం కిలో రూ.280, టమాటాలు కిలో రూ.100లు ధర పెరిగింది. చిక్కుళ్ళు కేజీ రూ.100, దోసకాయ కిలో రూ.50 ధరలు పెరగడం కారణంగా సామాన్య ప్రజలు కొనుగోలు చేయడంలో ఆసక్తి చూపడం లేదు. కొంతమంది ప్రజలు మాత్రమే కావలసిన మేర కొనుగోలు చేస్తున్నారు. అందుబాటు ధరల్లో కూరగాయలు లభిస్తే వ్యాపారం బాగుంటుంది.

- కలివి సురేష్, కూరగాయల వ్యాపారి.

ధరలు తగ్గించేలా అధికారులు చర్యలు చేపట్టాలి

ప్రభుత్వం విద్య, వైద్యం, తాగునీరే ప్రజలకు అందించాలని, ఉచిత పథకాల కాదు. ఉచిత పథకాల కారణంగా సామాన్యులకు అవసరమయ్యే నిత్యవసర సరుకులు ధరలు, వివిధ వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ఇప్పటికే బంగారం10 గ్రాముల అపరంజి (ప్యూర్) ధర సుమారు రూ.60 వేలకు చేరుకుంది. దాంతో స్వర్ణకారులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ విధి విధానాల కారణంగా నిత్యవసర ధరలు పెరిగాయి. అలాగే కూరగాయల ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా ఆకాశాన్నంటాయి. పెరిగిన ధరల కారణంగా సామాన్య ప్రజలు, స్వర్ణకార కార్మికుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలి.

- ఆర్కాట్ కుమార్, స్వర్ణకార సంఘ నాయకులు.

జగనన్న సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర కలువాయి : కలువాయి మండలంలోని చిన్న గోపవరం పంచాయతీ, దాచూరు గ్రామ సచివాలయంలో మంగళ వారం రోజు జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ11 పత్రాలు, 24 వ తేదీ నుండి చేసిన ఇంటింటి వాలంటీర్స్ సర్వేలో ప్రజలు కోరిన ధ్రువీకరణ పత్రా లను కలువాయి జడ్పిటిసి బి. అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో , మండల ఎమ్మార్వో జి. స్వర్ణ మండలఅభివృద్ధి అధికారి డి. నారాయణ, మండల విద్యాశాఖ అధికారి శేషగిరి బాబు సర్పంచులు ఎంపీటీసీ లు సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు అభిమా నులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 16/, 16/2 ఆదిత్య నగర్, రాంజీ నగర్ వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని తనిఖీలు, రిజిష్టరు, నోటీ సు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరు లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాట్లను అన్ని సచి వాల యాల్లో ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని, జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికీ చేరువయ్యేలా ప్రతి సచి వాలయం సెక్రెటరీ కృషి చేయాలని కమిషనర్ సూచించారు. సచి వాలయాల్లో పెండింగులో ఉన్న సేవలను గడువు లోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిష నర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకో వా లని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్ప కుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర - కావలి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తెలిపారు. మంగళవారం పట్టణంలోని తుఫాన్ నగర్ పాత మసీదు ఎదురుగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, యమ్ అజిత్ బాబు మాట్లాడుతూ సంస్థ ద్వారా ఇప్పటికే పర్యావరణ పరిరక్షణ కోసం 1600 మొక్కలు పైగా నాటడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగానే నేడు మరికొన్ని మొక్కలు నాటామని పేర్కొన్నారు.

ఆధిపత్యపోరుతో ముందుకు సాగని వైసీపీ

- నాయకుల పోరులో నష్టపోతున్న కార్యకర్తలు
- పార్టీ కార్యక్రమాలకు ద్వితీయ శ్రేణి నాయకులు దూరం



విశాలాంధ్ర- వరికుంటపాడు: వర్గ విభేదాలు, కుల సమీకరణలతో విడిపోయి ఎవరికివారు యమునా తీరే అన్న చందంగా మండల వైసిపి నాయ కత్వం తయారైందని మండల ప్రజలు చర్చించు కుంటున్నారు. రానున్న కొద్ది నెలల్లో ఎన్నికల యుద్ధానికి పార్టీలు సిద్ధమవుతుంటే వరి కుంట పాడు మండల వైసీపీలో మాత్రం గ్రూపు రాజకీయాలతో పార్టీ ముందుకు సాగడం లేదని మండల ప్రజలు గుసగుసలా డుకుంటున్నారు. ముఖ్యంగా ఆధిపత్య ధోరణితో ఆ వర్గం ఈ వర్గం అనుకుంటూ కాలం వెల్లదీస్తున్న నాయకుల వ్యవహార శైలి సామా న్య కార్యకర్తలకు మింగుడు పడడం లేదని ద్వితీయ శ్రేణి నాయ కులంటున్నారు. ఉదయగిరి వైసిపి అభ్యర్థిత్వంలో రకరకాల సమీకరణల జరిగిన నేపథ్యంలో అప్పుడు కొంత క్యాడర్ అయోమయ పరిస్థితిలో ఉంది. కానీ నేడు వైసిపి అధిష్టానం మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఇన్ చార్జిగా నియమించడంతో వైసీపీ శ్రేణుల్లో కొంత ఉత్సాహం కన బడు తోంది. కానీ ఈ వర్గ విభేదాలు, ఆధిపత్య ధోరణులు పార్టీకి నష్టం చేస్తా యో లాభం చేకూర్చుతాయో వేచి చూడాలి. గడచిన సాధారణ ఎన్నికల్లో మండలంలో మూడువేల పైచిలుకు ఓట్లు మెజార్టీ సాధించిన వైసిపి నేడు ఆ దిశగా మెజారిటీ సాధించడానికి పావులు కదుపుతున్నట్టుగా లేదు అని అనిపిస్తుందని ప్రజలు అంటున్నారు.

ఒకే వరలో రెండు కత్తులుగా గ్రూపు రాజకీయాలు

మండలంలో రెండేళ్లుగా వైసిపి రెండు గ్రూపులుగా విడిపోయి ఒకరి మీద ఒకరు పై చేయి సాధించడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ గ్రూపు రాజకీయాలు మండల ప్రజలకు విదితమే. ఒక గ్రూప్ కి మండల కన్వీనర్ అంద్రా బాల గురువారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, మాజీ జెడ్పిటిసి భోగినేని శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ పుల్లయ్య నాయుడు తదితరులు ఉండగా, మరొక వర్గం ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అలీ అహ్మద్ , మాజీ మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, మాజీ మండల బూత్ కన్వీనర్ మాగంటి శ్రీనివాసులు నాయుడు, తదితరులు ఉన్నారు. ఈ వర్గ విభేదాలపై పార్టీ అధిష్టానం దృష్టి సారించి ఇరువర్గాలను సమన్వయ పరిస్తే కానీ పార్టీ మనుగడ సాగించలేదని మండల ప్రజలు అంటున్నారు. పార్టీ సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఉదయగిరి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిలు ప్రత్యేక చొరవ చూపి ఇరు వర్గాలను పిలిపించుకొని సమస్యను పరిష్కరిస్తే మండలంలో గత మెజారిటీ సాధించడం సులువేనని మండల కేంద్రంలో గుసగుసలు బలంగా వినపడుతున్నాయి.

అల్లూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి : బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు 125 వ జయంతి సందర్భంగా ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గా బా బు అధ్వర్యంలో కావలి సిపిఐ కార్యాలయంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దర్గాబాబు మాట్లాడుతూ మన్యంలో గిరిజనులు జీవితం దుర్భరంగా ఉండేవని, అటవీ ఉత్పత్తుల సేకరణకు ఆద్దంకుల సృష్టించి, అమ్ముకుని జీవించే వారిపై బ్రిటిష్ వాళ్ళుఘోరమైన దురాగతాలు చేసేవారన్నారు. గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసేవారన్నారు. మన్యం ప్రజల హక్కుల కోసం, బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగించేందుకు భారత స్వాతంత్ర్యం కోసం అసమాన పోరాటం చేసిన యోధుడు అని కొనియాడారు. దేశం కోసం 27 ఏళ్ళ వయస్సులోనే ప్రాణత్యాగం చేశారన్నారు. దేశం నుండి తెల్ల దొరలు పోవాలని పోలీసు స్టేషన్లు ముట్టడించి మెరుపు దాడి చేయటం అల్లూరికి చెల్లిందన్నారు. అల్లూరి సీతా రామరాజు అశయాలను నేటి యువత కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదవపు మహేష్, శ్రీనయ్య, రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ బసకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - కావలి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం మహా పాదయాత్ర ఈ నెల 7వ తేదీన కావలి నియోజకవర్గంలోకి వస్తున్న సందర్భంగా తగిన ఏర్పాట్లపై కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం కావలి రూరల్ మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్ద బసకు, పైలాన్ ఏర్పాటుకు, తుమ్మలపెంట రోడ్డు, ఆముదాలదిన్నెసెంటర్ వద్ద పాదయాత్ర బస చేసేందుకు కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థల పరిశీలన చేశారు.

చంద్రబాబుకు ప్రజాబలం..జగన్ కు పోలీసు బలం

- యువగళంతో సీఎంకు గుండెల్లో భయం
- ఏపీలో సైకో పాలన
- 2024లో టిడిపి విజయం తథ్యం
- టిడిపి నేత నారా లోకేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజాబలం మెండుగా ఉందని, సీఎం జగన్మోహన్ రెడ్డికి పోలీస్ బలం ఉందని, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ ఎద్దేవా చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో తమ పార్టీ విజయవంతం అని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలో మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో యువగళం యాత్ర నగరం లో నిర్వ హిం చారు . యాత్ర కొనసాగుతున్న క్రమంలో విఆర్సీ కూడలి వద్ద లోకేష్ కు గజమాలతో నాయకులు క్రేన్ ద్వారా సత్కరించారు. తొలుత నగరం లోని 54 డివిజన్ల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో శాఖ కార్యదర్శిలు, కార్యకర్తల, అభిమానులతో ర్యాలీలు, డప్పుల ప్రదర్శన, కేరళ కళాకారుల వాయిద్యాలు, డిజె సౌండ్ లతో నృత్యాల ఊరేగింపులతో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సీఎం జగన్ సైకోల పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాగే రాజధాని చెప్పుకునే వీలు లేకుండా, మూడు రాజధానుల జపం చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్ తరాలకు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రజాధనాన్ని దోచుకునే శ్రద్ధ, ప్రజా సమస్యల పరిష్కారంలో లేదని విమర్శించారు. నవ్యాంధ్రప్రదేశ్లో గంజాయి ముఠా ఆగడాలకు అంతు లేదన్నారు. అదుపు చేయాల్సిన ప్రభుత్వం వైఫల్యం చెందిందని, దాంతో గుడిలో, బడిలో గంజాయి దొరికేలా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా బెంగళూరు, హైదరాబాదు, ఇడుపులపాయ, తాడేపల్లి గూడెం, విశాఖపట్నం తదితర ప్రాంతాలలో ప్యాలెస్లు నిర్మించుకొని విలాస వంతంగా జీవిస్తున్నారని ఆరోపించారు. పూర్తిగా ప్రజా సమస్యల పరిష్కరించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి అనంతరం ఇప్పటివరకు సుమారుగా తొమ్మిది సార్లు కరెంటు బిల్లులు పెంచారని, ఆర్టీసీ బస్ చార్జీలు మూడుసార్లు, వంటగ్యాస్ రెండుసార్లు, పెట్రోల్, డీజిల్ సెంచరీలు దాటేలా పలుమార్లు ధరలు పెంచారని విమర్శించారు. సామాన్యుల వాడే వంటగ్యాస్ రూ.1300 లు పెంచారని, దాంతో సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త, డ్రైనేజీ, ఇంటి పన్ను తదితర పన్నులతో సామాన్యుల పై మోయలేని పన్నుల భారాలను మోపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో పీల్చే గాలికి కూడా పన్నువేస్తారని ఎద్దేవా చేశారు. టిడిపి విజయానికి నాంది నెల్లూరు జిల్లా తోనే ప్రారంభం అవుతుందని అందులో భాగంగానే ఈరోజు అధికార పార్టీ చేస్తున్నటువంటి వైఫల్యాలను ప్రశ్నించారని ఆ పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, ఆనం రామనారాయణ రెడ్డిని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించారు.. తాను జనవరి 27వ తేదీన యువగళం యాత్ర ప్రారంభించామని అప్పుడే తాను చెప్పానని నెల్లూరు నుంచి మార్పు ప్రారంభం అవుతుందని ఆ రోజే చెప్పానని గుర్తు చేశారు. చెప్పినట్లుగా నెల్లూరులో పెను మార్పులు రాజకీయంగా సంభవించాయని దీమ వ్యక్తం చేశారు. తాను నిర్వహిస్తున్న ఈ యాత్రలో ప్రజా ఆదరణ మెండుగా లభిస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజా సమస్యలు తెలుసుకుని, పరిష్కార మార్గానికై తాను యాత్ర నిర్వహిస్తున్నానని తెలిపారు. జగన్ బాబాయి హత్యకేసులో జగన్ పాత్ర ఉందని, సిబిఐ ఆలోచనలోఉందని తెలిపారు. అలాగే అవినాష్ రెడ్డి ప్రధాన సూత్రధారిగా, జగన్ బాబాయి హత్యకు వ్యవహరించారని సిబిఐ చార్జిషీట్లో ఉందని ఆరోపించారు. ధనార్జన లక్ష్యంగా జగన్ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. అలాగే జగన్ కాళ్ళకి తొడుక్కునే చెప్పులు సుమారు లక్ష, తాగే వాటర్ బాటిల్ వెయ్యి రూపాయలు అని తెలిపారు. వీటన్నిటిని క్షుణ్ణంగా ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఆయనకు తగిన బుద్ధి చెప్తారని ఆరోపించారు. త్వరలో వైసీపీ జెండా పక్కన పడేసే రోజులు దగ్గరలో ఉన్నాయని విమర్శించారు. యాత్రలో ఎమ్మెల్యేలు ఆనం రామ నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి నగర ఇంచార్జ్, మాజీ మంత్రి నారాయణ, మాజీ మంత్రి రమేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి నెల్లూరు నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు , కపిర శ్రీనివాసులు, మహిళా నాయకురాలు అనురాధ, రేవతి పాల్గొన్నారు. నారా లోకేష్ యువకుల పాదయాత్ర నెల్లూరు నగరంలో వి ఆర్సి సెంటర్ నుండి ప్రారంభమై ట్రంకు రోడ్డు గాంధీ బొమ్మ కనకమహల్ సెంటర్, సుబేదారి పేట, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి, సెట్టిగుంట రోడ్డు, పెన్నా వారధి మీదుగా సాలు చింతల కు చేరుకుంటుంది. అక్కడ నుండి కోవూరు టిడిపి నాయకులు లోకేష్ కి స్వాగతం పలికి నియోజకవర్గంలోని యాత్రను కొనసాగిస్తారు.

ఇంటూరికి టిడిపి, దళిత నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా కందుకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిడిపి దళిత నాయకులు నాగేశ్వరరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం శాలువాతో సత్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ , డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ల జ్ఞాపికను అం దించారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ 2024 సంవ త్సరంలో జరగనున్న సార్వత్రి క ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వర రావు గెలుపుకోసం కందుకూరు నియోజకవర్గంలోని దళితు లందరిని ఏకం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికా ర ప్రతినిధి గోచిపాతల మోషే , యస్.సి సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చదల వాడ కొండయ్య , కందుకూరు నియోజకవర్గం యస్.సి సెల్ కార్యదర్శులు కసుకుర్తి నవరత్నం , దువ్వూరి రమేష్ చంద్ర , గౌడపేరు ప్రసాదు , గౌడపేరు అనీల్ ,ఉలవపాడుమండలం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , జడ యానాది , ఆలూరి ఆనంద్ , అద్దంకి అశోక్ , అత్యాల శరత్, పరుశు సైమన్ , ఆలూరి చిరంజీవి , ఆలూరి మల్లికార్జున, రావినూతల రజినీ కుమార్ , ఆలూరి రవితేజ , ఆలూరి ఆశీర్వాదం, ఆలూరి అశోక్ పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి: వంగవీటి మోహన రంగ 76వ జయంతి వేడుకలు రంగా అభిమాని దేవరకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని కారోనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు బెజవాడలో రంగా చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణంలోని రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డిఆర్ జయంతి

విశాలాంధ్ర - కావలి : పట్టణ రెడ్ క్రాస్, రక్తదాన ఉద్యమాలకు పునాది వేసిన మహనీయుడు డాక్టర్ దొడ్ల రామచంద్రా రెడ్డి అని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ దాకా రవు రవిప్రకాష్ పేర్కొన్నారు. మంగళ వారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో డిఆర్ 94వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ కావలి తథాగతుడు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి విశ్వోదయ విద్యాసంస్థలను స్థాపించడం ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్యాదానం చేయడమే కాక వారిలో మానవతా విలువలను పెంపొందింపజేశారని అన్నారు. సేవా సాంస్కృతిక రంగాలలో వారిని ప్రోత్సాహించారని అన్నారు. తాను రెడ్ క్రాస్ జీవిత సభ్య త్వం తీసుకోవడంతో పాటు విశ్వోదయ బాలుర, బాలికల పాఠశాలలలో జూనియర్ రెడ్ క్రాస్ శాఖలను ఏర్పాటు చేసారని, ప్రముఖ రక్తదాత పెళ్ళకూరి గోపిక్రిష్ణకు జెబి కళాశాలలో ఉద్యోగం కల్పించి, కావలి ప్రాంతంలో రక్తదాన ఉద్యమానికి పునాది వేశారని వివరిం చారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, మరణానంతర సేవల విభాగం కన్వీనర్ పేరూరి కొండలరావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి: జవహరభారతి అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో విశ్వోదయ రూపశిల్పి, విద్యాదాత డాక్టర్ దొడ్ల రామచంద్రా రెడ్డి 94వ జయంతి ఉత్సవం మంగళవారం 'జవహర్ స్క్వేర్' సందు జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, వారి సతీమణి లక్ష్మీ వినయ్ కుమార్ రెడ్డి విచ్చేసి డిఆర్ స్థూపానికి పుష్పగుచ్ఛాలు ఉంచి డిఆర్ ఆలోచనలను మననం చేసుకున్నారు. కళాశాలలో పనిచేస్తున్న కంటెన్జెంట్ సిబ్బందికి లక్ష్మీ వినయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమం జవహర్ భారతి అధ్యాపక సంఘం కార్యదర్శి ప్రెసిడెంట్ పి.భాస్కర్ రావు, కార్యదర్శి డాక్టర్ డి. వెంకటరావు, ట్రెజరర్ డాక్టర్ పి.విశాలాక్షీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రాజగోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, పి.సుబ్రహ్మణ్యం నాయిడు, న్యాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జే.కృష్ణప్రసాద్, జవహర్ భారతి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వంగవీటి మోహన్ రంగకు నివాళులు

విశాలాంధ్ర- రాపూరు:వంగవీటి మోహన్ రంగా జయంతి సంద ర్భంగా రాపూరు మండల జనసే న పార్టీ కాపు సేన ఆధ్వర్యంలో మంగళవారం వంగ వీటి మోహ న రంగా జయంతి వేడుకలు నిర్వహించారు. పేద ప్రజ ల ఆశాకిరణం, ప్రజానేత, మా జీ శాసనసభ్యులు వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వెసి నివాళులు అర్పించి, ఆయ న సిద్ధాంతలకు అనుగుణం గా పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేనని ఆదరించి ప్రజలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు మంచి పాలన అందించేందుకు పవన్ కల్యాణ్ ని ముఖ్యమంత్రి గా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాపుసేన అధ్యక్షుడు బట్టు పెంచలయ్య , రాపూరు మండ ల అధ్యక్షుడు పెంచలస్వామి, వీర మహిళ కస్తూరి, మండల నాయకులు మేకల వేమయ్య పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన శ్రీనాథ్

విశాలాంధ్ర - కావలి: తన అభిమాన హీరో రామ్ చరణ్ ను కలవడానికి సైకిల్ యాత్ర చేపట్టిన నెల్లూరు మైపాడు కు చెందిన షేక్ ముజామిల్ (బాబు) కు కావలి పవన్ కళ్యాణ్ ఫాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా స్వాగతం పలికారు. నెల్లూరు నుండి సైకిల్ యాత్ర చేపట్టిన బాబు కావలికి చేరుకోగానే అతనికి పూలమాల వేసి, మార్గమధ్యంలో ఏమైనా అవసరం ఉంటే తామున్నామన్న ధైర్యం ఇచ్చి బాబు కి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలా శ్రీనాథ్, మణికంఠ, పవన్, పోబ్బ సాయి, వెంకట సుబ్బయ్య, సుధీర్, శరన్, మండా శ్రీను, చంటి, రిషికేష్, ప్రవీణ్, మెగా అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా బొల్లినేని 63 వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరిలోని బొల్లినేని క్యాంపు కార్యాలయం లో, టిడిపి కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు 63 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎనిమిది మండలాల టీడీపీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, వందలాది మంది కార్యకర్తలు, అభిమానుల మధ్య రామారావు భారీ కేక్ను కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం టీడీపీ నాయకులు ఆయనకు పూలమాలలు, గజమాలలతో, శాలు వాలతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ ఈ నెల 10 వతేది నుండి జలదంకి నుండి కొండాపురం వరకు యువగళం లోకేష్ పాదయాత్ర ప్రారంభం అవుతుందని వేలాది మంది పాల్గొని పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాకు మహేష్,క్లస్టర్ ఇంచార్జ్ చంద్రమౌళి, సర్పంచ్ వెంగప నాయుడు, వేణు, స్వర్ణ కొండయ్య, మదన్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యా ప్రదాత డిఆర్ కు ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి: డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని అంగన్ వాడీ కేంద్రంలో విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యాప్రదాత, విద్యా జ్యోతి డాక్టర్ డి.ఆర్ జయంతి సందర్భంగా డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, ఐసిడిసి సూపర్ వైజర్ సుహాసిని, వార్డ్ పోలీసు పవిత్ర, టీచర్ శారద, కాలనీ వాసులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు విద్యాసంస్థలు స్థాపించారని, డి.ఆర్ ఆశయాలను వివరించి, చదువు ప్రాముఖ్యతను వివరించారు. డైరెక్టర్ తాతిరెడ్డి మాట్లాడుతూ డి.ఆర్ నైతిక విలువలకు, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనమని, లక్షలాది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన విద్యాప్రదాత, విద్యాజ్యోతి అని నివాళులు అర్పించారు. బాల కార్మికులుగా ఎవ్వరూ వుండరాదని, పిల్లలను బాగా చదివించాలని గిరిజనులను కోరారు. తదుపరి విద్యార్థులకు విద్యా సామగ్రి (పలకలు, నోట్ పుస్తకాలు,పెన్సిళ్ళు, రబ్బర్లు) పంపిణీ చేశారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అంక భూపాల పురం నందు మన్యం వీరుడు అల్లూరి సీతా రామ రాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె. మలీన్స్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు త్యాగాలు మనందరికీ ఆదర్శనీయమని తెలియజేసినారు. అనంతరం కె వి ప్రసాద్ మాట్లాడుతూ బ్రిటిష్ వారిని ఎదిరించిన పోరాట వీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు అని గిరిజనుల హక్కుల కోసం వీర మరణం చెందిన మహావీరుడు అటువంటి మహనీయులు త్యాగాలు గుర్తు చేసుకుని మంచి భావిభారత పౌరులుగా ఎదగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు లు పి. ఆదినారాయణ,ఏ. రమేష్, వి. శారద దేవి, జి. మాల కొండయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏ ఎస్ పేట మండలంలోని పలు కార్యాలయాల్లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ తన పోరాట పటిమతో తెల్ల దొరలను గజగజలాడించిన వీరుడు సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: జగనన్న సురక్ష ద్వారా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జులై ఒకటవ తేదీ నుండి గ్రామ వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహి స్తున్నామని దీనికి అందరూ సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బడే వారి పాలెం, నేకు నాంపు రం గ్రామ సచివాలయాలలో జగనన్న సురక్ష లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయ న మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించే బృహత్తర కార్యక్ర మానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనుందన్నారు. జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకూ అధికారులు సచివాలయ పరిధి లో క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువ పత్రాలను జారీ చేస్తారని, ఈ క్రమంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మాట్లాడి వారికి అవసరమైన సేవలకు సంబంధించిన అభ్యర్థనను రిజిస్టర్ చేస్తారని అన్నారు. క్యాంపు నిర్వహించే రోజున సరైన ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యేలా చైతన్య పరుస్తున్నారని, క్యాంపులోనూ సమస్య లపై అభ్యర్థనలు, ఫిర్యాదులు స్వీకరిస్తారని ఈ అవ కాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఇంటూరి భారతి ఎంపీపీ పోనుగోటి మౌనిక,ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, తహశీల్దార్ సుందరమ్మ, సర్పంచ్లు కొల్లూరి లక్ష్మమ్మ, దార్ల కోటేశ్వ రమ్మ, ఎస్బలు బి.బి. మహేంద్ర నాయక్, వి. వెంకటే శ్వర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ అనుమోలు వెంక టేశ్వర్లు, అధికార ప్రతినిధి పరిటాల వీరస్వామి, వైసీపీ నాయకులు ఇంటూరి హరి బాబు, నల్లమోతు చంద్రమౌళి ,కొల్లూరి లక్ష్మీ నరసింహం, కట్టా హనుమంతురావు, కుంబాల క్రాంతి,కొల్లూరి గోవిందు, మద్దాలి రామారావు, నరసింగరావు, కోటయ్య, వేణు కంచర్ల బాలాజీ, సర్పంచ్ చెన్నెబోయిన ఓబులు కొండయ్య,ప్రగడ వెంకటేశ్వర్లు, అనుమోలు వెంకటస్వామి, చెన్నె బోయిన శ్రీను, ప్రభుత్వ అధికారులు, వైసిపి ముఖ్య నాయకులు, కన్వీనర్లు వలం టీర్లు, గృహ సారథులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర - నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో మంగళవారం అల్లూరి సీతా రామరాజు 126 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్‌రావు అల్లూరి సీతా రామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, (1897 జూలై 4 1924 మే 7) భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అన్నారు. ఆయన సాయుధ పోరాటం స్వాతంత్రోద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కోసం తన ప్రాణా లర్పించిన యోధుడు అన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు వేష ధారణలో ఉన్న అక్షయను అభినందించారు. అనంతరం వక్తృత్వ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సీఆర్‌పీ బుజ్జమ్మ, పాఠశాల ఉపాధ్యా యులు హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చిట్టగుంట:బోగోలు మండలం కడనూతలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొండ రెక్కలచిట్టి బాబు కుటుంబానికి కాంద్ర యువ నేస్తం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి కర్మకాండలకు ఆర్థిక సహాయం చేసిన కాంద్ర సతీష్ నాయుడుకి చిట్టిబాబు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాగృతి నాయకుడు బాపట్ల వెంకటపతి పీట్ల ప్రత్యూష రాజా జగదీష్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక ప్రశాంతత, జ్ఞానోదయం

విశాలాంధ్ర -వరికుంటపాడు: పుస్తక పఠనంతో ప్రపంచ జ్ఞానం, అవగాహన ,నడవడిక తెలుస్తుందని గ్రేడ్ త్రి లైబ్రేరియన్ ఏ సునీల్ కుమార్ తెలిపారు. మండల కేంద్ర మైన వరుకుంటపాడు గ్రంథాల యం లో ఆయన మాట్లాడుతూ 2023/ 24 సంబంధించి కొత్త పుస్తకాలు, కంప్యూటర్లు ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. పుస్తక పఠనంతో దేశ స్వాతంత్ర పోరాటం గురించి, స్వాతంత్ర సమరయోధుల గురించి తెలుసు కోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఖాళీ సమయాల్లో గ్రంథా లయం కొచ్చి పుస్తక పఠనం చేయాలని తద్వారా మానసిక ప్రశాంతత, అవగా హన పెరుగుతుందని ఆయన తెలిపారు. మండల ప్రజలు గ్రంథాలయ సేవలను వినియోగిం చుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-లింగసముద్రం: మండల కేంద్రం లింగ సముద్రంలో తెలుగు యువ త ఉపాధ్య క్షులు కడప రంగ య్య ఆధ్వర్యంలో టిడిపి కందుకూరుని యోజక వర్గం జన్మది నోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రంగయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపికి ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని అందించి ముందుకు నడిపిస్తున్న నాగేశ్వరరావు ఇదే విధంగా శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తహాశీల్దారును కలిసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్ శివ కృష్ణయ్యను వైసీపీ నేతలు కలిశారు. వీరిలో వెంకన్న పాలెం కు చెందిన వైసిపినేత వాసిరెడ్డి రామిరెడ్డి (ఆడిటర్) ఆవు ల మనోహర్ రెడ్డి, పిడూరు పాలెం వైసిపి నాయకుడు ఉగ్గు మూడి గోపిరెడ్డి, నువ్వూరు పద్మనాభ రెడ్డి ,బద్దెవోలు వైసీపీ నాయకులు గాడిమేని సూల మయ్య తహాశీల్దారును కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వంగవీటి జయంతి

విశాలాంధ్ర- జలదంకి: వంగవీటి మోహన్ రంగ 76వ జయంతిని జలదంకి బస్టాండ్ సెంటర్లో నిమ్మలపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మోహన్ రంగ ఆశయ సాధన కోసం యువత ముందుకు వెళ్లాలని శ్రీనివాసులు అన్నారు. వంగవీటి మోహన్ రంగా తర్వాత 30 సంవత్సరాలలో మనకంటూ ఒక నేత ముందు కు వచ్చారని ఆనేతకు అందరూ అండగా నిలుద్దామని యువతకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి కాపునాడు అధ్యక్షులు సురేష్, జనసేన సిద్దు హాజరయ్యారు. కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండలం జనసేన అధ్యక్షులు తోట మురళీ, జనసేన నియోజక వర్గం సభ్యులు రామచైతన్య, కొల్లి మోహన్ ,పోలిశెట్టి కోటేశ్వరరావు, కొండ య్య, చెన్నం శెట్టి శ్రీనివాసులు, యువకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర -ఉదయగిరి: జగన న్న సురక్షను అందరూ సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అంద జేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ ఎం హరి నారా యణన్ పేర్కొన్నారు. మంగళ వారం మండ ల పరిధిలోని నేల టూ రు సచివాలయ పరిధిలో జరుగుతున్న అన్నా సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసి సర్వీస్ డెస్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్షలో భాగంగా వాలంటీర్లు, సచి వాలయ సిబ్బంది ముందు ఇంటింట సర్వే చేపడతారన్నారు. వారి సర్వేలో అర్హులై ఉండి ఏదైనా కారణం వల్ల నవరత్నాలు పథకాలు పొందలేకపోతే పరిశీలించి వారికి లబ్ధి చేకూర్చడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా అందజేయడంతో పాటు ఆధార్ లో మార్పు లు చేర్పులు భూ సమస్యలను పరిష్కరి స్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. నేలటూరు గ్రామానికి చెందిన పెంద్యాల రాగమ్మ తనకు వితంతు పింఛను మంజూరు చేయాలని కలెక్టరుకు విన్నవించగా సచివాలయ సిబ్బందిని పరిశీలించాలని ఆగస్టు మాసంలో పింఛన్లు అంది స్తామని ఆమెకు సూచించారు. నెల టూరు గన్నేపల్లి పంచాయతీకి సంబంధించి రెవెన్యూ యూత్ వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. వీటిని పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసి ఇబ్బందికి తగు సూచనలు అందజేశారు. వైద్యశాలలో ఎక్స్‌రే, ఈసీ పరీక్షల రూములను పరిశీలించారు.

పేదోడి ఆరోగ్యానికి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పేదవాడి ఆరోగ్యానికి భద్రత కల్పించడమే లక్ష్యంగా, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ముత్తుకూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాడు నేడు పథకంలో భాగంగా నూతన ఆసుపత్రి భవన నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యాధునిక పరికరాలతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ముత్తుకూరు పిహెచ్‌సిలో ఇది వరకే రూ.32 లక్షలతో కనీస మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.కోటి రూపాయలు అంచనా తో ముత్తుకూరు, వరిగొండ పీహెచ్‌సీలలో శంకు స్థాపన చేసిన నూతన ఆసుపత్రి భవన నిర్మాణాలను నాలుగు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 7 నూతన ఆస్పత్రి భవన నిర్మాణాలకు రూ. 3.50 కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి బాధ్య తలు చేపట్టినప్పటి నుంచి దేశంలో ఎక్కడా లేని విధంగా వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి పేదవాడికి విస్తృతమైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో డిఎంహెచ్‌ఓ పెంచలయ్య, ఎంపీపీ గండవరం సుగుణమ్మ, జడ్పిటిసి వెంకటరమణయ్య, ఎంపీడీవోలు సుస్మిత, హేమలత, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మనిషికి చిత్తశుద్ధి ఉండాలి: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రతి మనిషికి చిత్తశుద్ధి ఉండాలని అయితే చంద్రబాబు నాయుడుకి చిత్తశుద్ధి లేదని అందువల్లే ప్రజలు ఆయన్ని విశ్వసించరని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తుకూరు మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో నాడు నేడు కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే 34 0లక్షల రూపాయలతో ఇటీవల మండల కేంద్రం లో వేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పిడతపోలూరు వడ్డీ పాలెం లో 35 లక్షల రూపాయలతో వేసిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు అనంతరం సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష సభలో ఆయన మాట్లాడుతూ మాట నిలబెట్టుకునే దమ్ము ధైర్యం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. జగనన్న సురక్ష లో భాగంగా వాలంటీర్లు, వార్డ్, గ్రామ సచివాలయ ఉద్యోగులు మండల స్థాయి అధికారులు సైతం ప్రజల సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించే ప్రక్రియ చేపట్టారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హత ఉండి కొన్ని కారణాలవల్ల సంక్షేమ పథకాలు అందని వారికి అధికారులు వారి కార్డులలో తప్పిదాలను సరిచేస్తారన్నారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరిం చేందుకు సర్వేపల్లి నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా జేసీ కూర్మనాథ్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. కొన్ని సంవత్సరాలుగా అపస్మృతంగా ఉన్న సమస్యలను సైతం ఈ కార్యక్ర మంలో సరిచేస్తారన్నారు. తమ ప్రభుత్వం శంకు స్థాపనలు చేయడమే కాకుండా ప్రారంభోత్సవాలు కూడా చేస్తోం దని గత ప్రభుత్వం శంకుస్థాపనలకే పరిమితమైం దన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలు అన్నిటిని పరిష్కరించామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్ష ఉపాధ్యక్షులు గండవరం సుగుణ, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, ఎంపీటీసీ దీపమ్మ, సర్పంచ్ రాజకుమారి, నాయకులు కాకు టూరు లక్ష్మణ్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, ముత్యం గౌడ్, జనార్దన్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, సర్పంచు లు, ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వంగపాటి ఆకాష్ కుటుంబానికి అండ

- రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇటీవల సైదాపురం పోలీసు స్టేషన్ లో ఆత్మహత్య యత్నానికి పాల్పడి తిరుపతి స్విమ్స్ లో మృతి చెందిన వంగపాటి ఆకాష్ కుటుంబానికి అండగా ఉండి ఆ కుటుంబానికి న్యాయం జరిగే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. రాపూరు మండలం, జోరేపల్లి పంచాయతీ పరిధిలోని అక్కమాంబపురం గ్రామానికి చెందిన వంగ పాటి ఆకాష్ ను ఇటీవల ఓ కేసు నిమిత్తం సైదాపురం పోలీసు స్టేషన్ కు తీసుకుని రాగ, స్టేషన్ లో ఆత్మ హత్యాయత్నం చేసుకొని తిరుపతి స్విమ్స్ లో మృతి చెందారు. అందులో భాగంగా సోమవా రం మధ్యాహ్నం రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ యం విక్టర్ ప్రసాద్, అధికారులతో కలసి అక్కమాంబపురం గ్రామానికి చేరుకొని మృతుని తల్లి దండ్రులు అంకయ్య, సుజాతలను పరామర్శించి, కు టుంబానికి అండగా ఉండి ప్రభుత్వ పరంగా అన్నీ విధాలా ఆదు కుంటామని తెలిపారు. మృతికి కారణమైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకో వడంతో పాటు ప్రభుత్వ పరంగా మృతిని కుటుం బానికి అందాల్సిన నష్ట పరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు తీసు కోవాలని అధి .కారు లకు ఆదేశాలు ఇస్తా మని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తు న్నట్లు పేర్కొ న్నారు. ముఖ్యంగా ఎస్సీ ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్‌సి కమి షన్ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎస్‌సి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ కుల, మత, వర్గ వివక్షత లేకుండా అందరికీ సామాజిక న్యాయం అందజేసినట్లు తెలి పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు రాజ్యాంగ హక్కులను అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్.సి కమిషన్ చైర్మన్ తెలిపారు. ఎస్‌సి కమిషన్ చైర్మన్ వెంట నెల్లూరు ఆర్డీఓ మలోల, సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, డిఎస్పి లు కోటారెడ్డి, వెంకటరమణ, రాపూరు తహాశీల్దార్ వై. సుభాషి ణి, పొదలకూరు ఎ.ఎస్.డబ్ల్యూ.ఓ నరసింహా రెడ్డి, పలు దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - నెల్లూరు: సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని కొండాపురం ఎంపీపీ బొడ్డు అనురాధ అన్నారు. మంగళ వారం కొండాపురం మండలం గుడవల్లూరు,చింతల దేవి పంచా యతీలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె విచ్చేసి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 సూత్రాలు అమలు పరచాలని అవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజలకు కుల, నివాస, ఆదాయ, కుటుంబ, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నామన్నారు, ఆధార్ లో మార్పులు చేర్పులు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు, అసైన్మెంట్ భూములలో ఏమైనా సమస్యలు ఉంటే అది సరి చేసుకోవడానికి మంచి మార్గం అన్నారు,ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు,

లోకేష్‌ను కలిసిన దివ్యాంగ సంఘాల ఐక్యవేదిక నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యువగళం పాద యాత్రలో భాగంగా నెల్లూరుకు విచ్చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నెల్లూరు దివ్యాంగ సంఘాల ఐక్యవేదిక నాయకులు కలిశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్‌బాబుకు వా రు వివరించారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచాలని, ఒకే ఇంట్లో దివ్యాంగులు ఎంతమంది ఉన్నా పింఛన్ ఇవ్వాలని, ప్రత్యేక దివ్యాంగుల కాలనీలు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ ఉద్యోగాలు మంజూరు, ఉపాధి అవకాశాలు, కార్పొరేషన్‌కు నిధులు, కృత్రిమ పరికాలు, తొల గించిన పింఛన్లు తిరిగి పునరుద్ధరించడం, తదితర సమస్యల పరి ష్కారంతో పాటు 2016 దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేయా లని ఈ సందర్భంగా లోకేష్‌ను దివ్యాంగులు కోరారు. దివ్యాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టేలా చట్టం తేవడంతో పాటు దివ్యాంగుల మనోభావాలు దెబ్బతినేలా పరుష పద జాలంతో మాట్లాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ స్పందిస్తూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే మూడు వేల రూపాయలు పింఛన్ ఇచ్చిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దివ్యాంగులను విస్మరించిందన్నారు. రానున్న టీడీపీ ప్రభుత్వ పాలనలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. లోకేష్‌ను కలిసిన వారిలో నెల్లూరు జిల్లా దివ్యాంగ సంఘాల ఐక్యవేదిక నాయకులు రమేష్ నాయుడు, బాబుయాదవ్, అరుణకుమారి, సుకుమార్, సుజాత, రాము లమ్మ, దొరసానమ్మ, లతీఫ్, అల్లాభక్షు ఉన్నారు.

ఎస్‌సి కమిషన్ చైర్మన్ ను కలిసిన కలెక్టర్, ఎస్‌పి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ సైదాపురం పర్యటన ముగించ కుని నెల్లూరులోని పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ ఎం. హరి నారాయణన్, యస్.పి తిరుమలేశ్వర రెడ్డి, ఎఎస్‌పి హిమవతి పుష్పగుచ్ఛం అందించారు. కొద్దిసేపు జిల్లా లో పరిస్థితులపై చర్చించారు. అనంతరం బయలు దేరి గుంటూరు వెళ్లారు.

పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర - నెల్లూరు: అడవి పుత్రుల సంక్షేమం కోసం కృషి చేసిన దేశభక్తుడు అల్లూరి సీతారామ రాజు అని అల్లూరి సీతా రామరాజు జాతీ య యువజన సంఘం అధ్యక్షురాలు రమాదేవి అన్నారు. మంగళవారం అల్లూరి సీతా రామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ వారిని వెళ్ల గొట్టేందుకు ఉద్యమం చేపట్టిన అల్లూరి సీతా రామరాజు అడవిలోని గిరిజనుల సంక్షేమం కోసం వారికి విద్య వైద్యం అందించిన మహ నీయుడని ఆమె అన్నారు. సీతారామరాజు జయంతిని ఆటో సోదరులతో పంచుకోవాలని ఆమె అందుకు అనుగుణంగా నెల్లూరు ఆటో స్టాండ్ లో అల్లూరి సీతా రామ రాజు పుట్టిన రోజు సందర్భంగా ఆటో డ్రైవర్లను సత్కరించి కేక్ కోసి అనం తరం బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, ఇతర ఆటో నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని మంగ ళ వారం ఘనంగా నిర్వ హించారు. ఎంపీడీవో శ్రీధర్ బాబు అల్లూరి సీతా రామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ బ్రిటిష్ వారిని గడగడ లాడించిన ఘనత సీతా రామరాజుదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జీవనోపాధులు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-అనుముసముద్రంపేట: మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే జీవనాపాదన పెంపొందించుకో వాలని వైఎస్‌ఆర్ క్రాంతి పదం ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక వైఎస్‌ఆర్ క్రాంతి పదం కార్యాలయంలో ఏఎస్ పేట వివో లో మహిళలకు మహిళ లీడ్ ఎంటర్ప్రైజెస్ గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆదాయం ఎలా పెంపొందించాలి.. జీవన విధానం ఎలా మెరుగుపరుచుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ముఖ్యంగా ఉమెన్ లీడ్ ఎంటర్ప్రైజెస్ గురించి తెలిపారు.ఆదాయం పెర గాలంటే జీవనో పాధులు ని పెంపొం దించు కోవాలంటే మీ రు వివిధ రకల జీవనోపాధులు వైఎ స్సార్ చేయూత వైస్సార్‌ఆసరా గురిం చి లోకోస్ యాప్ , మొబైల్ బుక్ కీపింగ్, గ్రేడింగ్, స్త్రీనిధి, ఉన్నతి రికవరీ, హౌసింగ్ లోన్స్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సతీష్ , సీసీలు , వివో ఎలు ,ఓబీలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ సంక్షేమం: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలతో, ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయి లో పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ పొందించిన జగనన్న సురక్ష పథకం తో అర్హులందరికీ సంక్షేమం సాధ్యమని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక రూరల్ నియోజకవర్గం పరిధిలోని 2, 26 డివిజనులోని 7 సచివాలయాల కేంద్రాలు, నగర నియోజక వర్గం పరిధిలోని 15, 39, 40 డివిజన్‌లోని మొత్తం 8 సచివాలయాల్లో మంగళ వారం ప్రారం భించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా కమిషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధా రంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు మంజూరు చేశారు. జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాలలో ఆధార్ అప్డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందించామని తెలిపారు. సచివాలయ సిబిరాలలో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్కుల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా మొత్తం 11 సేవలను అందిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి పన్ను పేరు మార్పు చేర్పులు, వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబం ధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు, చేర్పు లాంటి సేవలను అందించామని కమిషనర్ వివరించారు. ఈ కార్యక్ర మాల్లో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, స్థానిక డివిజనుల కార్పొరేట ర్లు, వైసిపి నాయకులు, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి కదిలొచ్చిన అధికారులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జనసేన తరఫున గత నెల రోజులుగా శ్రామిక నగర్ లో రోడ్లు,డ్రైనేజీ,నీరు సరఫరా దుస్థితిని వివరిస్తూ పలుమార్లు జనసేన తరఫున ప్రశ్నించిన సంగతి విదితమే. ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులు ఆ ప్రాంతం ను సందర్శించి మొత్తం అంచనా వేయగా దాదాపుగా 55 లక్షలు అవుతుందని, ప్రస్తుతానికి కార్పొరేషన్ లో నిధులు లేవని, ముఖ్యంగా అవసరమైన రోడ్లను గుర్తించి వాటి నిర్మాణం చేపడ తామని హామీ ఇచ్చారు. స్థానికులతో మాట్లాడి స్కూలు వెనుక రోడ్డు, పోలేరమ్మ వద్ద గల వీధులను ముందు వేయాలని స్థానికులు కోరారు. వీలైనంత త్వరగా ఈ రెండు రోడ్లను నిర్మిస్తామని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మౌలిక వసతుల లేమి తో ప్రాంత వాసులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని అధికారులు త్వరగా స్పందించి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని కోరారు. శ్రామిక నగర్ లో మంచినీటి సరఫరా రెండు రోజులకు ఒకసారి ఒక గంట మాత్రమే వస్తోందని, కలుషితమైన మీరు వస్తుందని వాటిని నివారించాలని కోరారు. వైయస్సార్ నగర్ లో నీటి ట్యాంకు ద్వారా సరఫరా చేసే నీరు కొన్ని ప్రాంతాలకు అందట్లేదని తగు చర్యలు తీసుకొని ఆయా ప్రాంతాలకు అందేలా చేయాలని కోరారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పైపులైన్ కనెక్షన్ ఇప్పించేందుకు తాము కూడా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, స్థానిక నాయకులు శ్రీను, హేమచంద్ర యాదవ్,ఖలీల్ పాల్గొన్నారు.

నాయబ్ స్నేహితుల మానవత్వం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కిడ్నీ సమస్యతో బాధప డుతున్న బాదుల్లా ఆపరేషన్ కోసం (కందుకూరు)ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ పిలుపుతో సింగరాయకొండ నుండి ఎఆర్‌సి, జివిఆర్ గవర్న మెంట్ హై స్కూల్ (2000-2001) టెన్త్ క్లాస్ బ్యాచ్ షేక్ నాయబ్ రసూల్ (ఎస్ఎస్ ఆర్), వారి మిత్రులు కలిసి బాదుల్ల ఆపరేషన్ కోసం 10 వేల రూపాయలు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కు వచ్చి సంస్థ సెక్రటరీ అండ్ ఫౌండర్ షేక్ షంషీర్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరీ హఫీజ్, ఇన్‌చార్జి ఆయుబ్ ఖాన్ పఠాన్, శంషుద్దీన్ పాల్గొన్నారు. సింగరాయకొండ లో ఉన్న షేక్ నాయబ్ రసూల్(ఎస్ఎస్ఆర్) వారి ఫ్రెండ్స్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

కొణిజేటి రోశయ్యకు పద్మ విభూషణ ప్రకటించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశ య్యకు పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించాలని ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కేవీ చలమయ్య కోరారు. తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య కు పద్మ విభూషణ ప్రకటించాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన స్వాతంత్ర సమరయోధులు కేవీ చలమయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆయన 90 వ జయంతి సందర్భంగా ఆయన స్వగృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవంగా రాజకీయ నేతగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఆయన పేరుతో 'స్మృతి వనం' ఏర్పాటు, పద్మ విభూ షణ ప్రకటించేందుకు కార్పొరేషన్ లో ప్రత్యేక తీర్మానం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డికి, కార్పొరేషన్ మేయర్ పొట్లూరు స్రవంతికి, శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు ఆర్‌వి శరశ్చంద్ర, నగర కంటి రవీంద్రనాథ్ పొల్లేటి నాగేశ్వరరావు సోమిశెట్టి వెంకటరత్నం రాయవరపు కళ్యాణ చక్రవర్తి, దర్శి నరసింహారావు, పేర్ల జనార్ధన్, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్ శేషగిరి పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో పనులు వేగవంతం: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేష న్: జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించు కుని, నిర్మాణ పనుల్లో వారిని పూర్తి స్థాయిలో విని యోగించు కోవాలని హౌసిం గ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదే శించారు. జగనన్న కాలనీల నిర్మాణ పనుల పురోగతిపై హౌసిం గ్ విభాగం, మెప్మా, నగర పాలక సంస్థ అధికారులతో కార్యాలయంలోని ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మంది రంలో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహిం చారు. జగనన్న కాలనీ లే అవుట్లలో అవసరమైన మౌలిక సదు పాయాలు, ఇతర వసతులను కల్పించేందుకు అదనపు కార్మికు లతో నిర్మాణ పనులు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహా లకు పొదుపు పథకం ద్వారా రుణాన్ని వడ్డీ లేకుండా అందిం చనున్నామని, ఆ మొత్తంతో ఫినిషింగ్ పను లను పూర్తి చేసి గృహాలను లబ్ధిదారులకు అంది స్తామని తెలిపా రు. స్థానిక కాలనీ నిర్మాణ సమయం నుంచే ప్రజల కు అందు బాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తా మని కమిష నర్ వెల్లడించారు. విద్యుత్తు, వీధి దీపాలు, సి.సి కెమెరాలు, మంచి నీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపా యాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయిం చనున్నా మని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరే షన్ ఈఈలు, డి.ఈలు, ఏ.ఈలు, మెప్మా విభాగం అధికారులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయం అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

బొల్లినేనికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండల కేంద్ర మైన వరికుంట పాడులో ఉదయగిరి మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావు జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు. ముందు కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మండల కన్వీనర్ చంద్ర మధు నాయ కత్వంలో పలుపురు టిడిపి నాయకులు కార్య కర్తలు కలిగిరి మండలంలోని టిడిపి కార్యాలయంలో బొల్లినేని జన్మ దిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మండల నాయకులు కార్యకర్తలు బొల్లినేని కి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్యానాయుడు, తెలుగు యువత అధ్యక్షు లు ముజ్జే లక్ష్మి నారా యణ, శ్రీకాంత్ యాదవ్, వెంకటయ్య, నాదెళ్ల రాజా,ఎస్సీ సెల్ అధ్యక్షు లు తాతపూడి లాభాను, మాజీ ఎంపీటీసీ ఆరోను, వెంగళరావు పలుపురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంజీవనీ ఆరోగ్య రథం సేవలు

విశాలాంధ్ర - నెల్లూరు: అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్థులకు ఉచితంగా కొండాపురం మండలం కొమ్మి రామాలయం వద్దకు వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలం దించారు. 180 మంది గ్రామస్థులు డాక్టరును వివిధ ఆరోగ్య సమస్య లతో సంప్రదించారు. వీరందరికీ ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ వ్యవ స్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గం టిడిపి నాయ కులు 67వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 640 మంది తమ ఆకలిని తీర్చుకున్నారు. 85వ రోజు చలివేంద్రం ద్వారా 740 మంది తమ దాహమును తీర్చుకొన్నారు కాకర్ల సురేష్ స్వయంగా పర్యవేక్షించారు. శెట్టిపాలెం గ్రామంలో పేట.లక్ష్మణ్, రేవతిల కుమారుడు పేట.యస్తిక్ పుట్టెంట్రుకల వేడుక కు విచ్చేసి యస్తిక్ ను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దామా మహేష్, మధు, మస్తాన్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

జనం కోసమే జగనన్న సురక్ష: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లింగసముద్రం: జనం కోసం నూతన అధ్యాయానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మహీధర రెడ్డి అన్నారు. మంగళవారం లింగసముద్రం మండలం, వీర రాఘవని కోట గ్రామ సచివాలయంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి, జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొన సాగ నుందని, జులై 1వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకూ అధి కారులు సచివాలయ పరిధిలో క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను జారీ చేస్తారన్నారు. ఈ క్రమంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజల తో మాట్లాడి వారికి అసవరమైన సేవలకు సంబంధించిన అభ్యర్థ నను రిజిస్టర్ చేస్తారని, క్యాంపు నిర్వహించే రోజున సరైన ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యేలా చైతన్య పరుస్తున్నారన్నారు. క్యాంపు లోనూ సమస్యలపై అభ్యర్థనలు, ఫిర్యాదులు స్వీకరిస్తారని, ఈ సేవలకు అందజేయాల్సిన డాక్యుమెంట్లు గురించి క్లుప్తంగా వివరించారు. కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, టైటిల్ డీడ్‌వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్‌కు మొబైల్ నెంబర్ , కౌలు రైతుకు సీసీఆర్‌సీ కార్డుకొత్త బియ్యం కార్డు, విభజన కార్డుహౌస్ హోల్డ్ విభజన, గుర్తింపు పొందిన అన్ని జిరాక్స్ కాపీలు కావాలని వివరించారు. 30 రోజుల15 వేల క్యాంపులతో 5.3 కోట్ల మంది ప్రజలకు చేరువై ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించ డమేలక్ష్యంగాజగనన్న సురక్ష కార్యక్రమం అని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఇలాంటి మంచి కార్య క్రమాలు ప్రజల వద్దకే చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం లోని ప్రతి వాలంటీర్, గృహ సారథి, సచివాలయ, మండల స్థాయి అధికారులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్నారు. ఇక ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే అందించేలా వాలంటీర్ వ్యవస్థ, గ్రామ సుపరిపాలనలో భాగంగా సచివాలయం వ్యవస్థను తీసుకొచ్చారనీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్ర మంలో లింగసముద్రం మండలం ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, జడ్పిటీసి చెన్ను నలిని పద్మజ, మండల జెసిఎస్ కన్వీనర్ వరికుటి కృష్ణారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ పిచ్చాపాటి తిరుపతిరెడ్డి ,ప్రభు త్వ అధికారులు, వైసిపి ముఖ్య నాయకులు, కన్వీనర్లు వాలంటరీస్, గృహ సారథులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.